# అంతర్జాతీయ సదస్సు నివేదిక

కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు మరియు చరిత్ర అధ్యయన శాఖల ఆధ్వర్యంలో 2020 ఫిబ్రవరి26, 27 తేదిలలో **"తెలుగు సాహిత్యం;చరిత్ర సంస్కృతి-సమాలోచన**" అనే అంశంపై రెండురోజుల అంతర్జాతీయ సదస్సునిర్వహించడం జరిగింది. తెలుగుభాషా, సాహిత్య, సంస్కృతులు నేటి ఆధునిక సాంకేతికయుగంలో నిర్లక్ష్యం చేయబడుతున్నాయన్నది జగమెరిగిన సత్యమే. ఈ నేపథ్యంలో సమాజంలోను,విద్యార్థిలోకంలో ను తెలుగుభాషా,సాహిత్యాల పట్ల నూతన చైతన్యాన్ని కల్గించాలనే ఉద్ధేశ్యంతోనూ,అంతరించి పోతాయని భావిస్తున్న తెలుగు చైతన్యదీప్తులను వెలుగులోనికి తీసుకురావడానికి మరియు సాహితీప్రేమికులలో,భాషావేత్తలలోనూ ప్రస్తుతపరిస్థితుల పట్ల  కల్పిచాలన్న సదాశయంతో ఈ సదస్సును ఏర్పాటు చేయడం అయినది.ఆయా అంశాలపై విషయనిపుణుల ప్రసంగాలు, సదస్సుకు హజరైన పత్రసమర్పకుల పరిశోధనపత్రాల సమర్పణలతో ఈ సదస్సు ఫలవంతం అయింది.

తేది 26.2.2020 న గౌరవనీయులైన పార్లమెంట్ సభ్యులు(రాజ్యసభ) శ్రీ టి.జి వెంకటేశ్‌గారు జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.ప్రారంభ సమావేశానికి కళాశాల ప్రాచార్యులు డా.సి.వి.రాజేశ్వరి గారు అధ్యక్షత వహించారు. ప్రారంభ సదస్సులో ముఖ్యఅతిథిలుగా గౌ.శ్రీ టి.జి.వెంకటేష్‌గారు,శ్రీ మండలి బుద్ధ ప్రసాద్‌గారు,గౌరవఅతిథిగా శ్రీ సంజీవ నరసింహ అప్పడుగారు,శ్రీ నారాయణస్వామి సన్యాసిగారు ఆత్మీయఆతిథులుగా ,శ్రీ కె.చంద్రశేఖర్ కల్కూరగారు,డా.శ్రీదేవి గారు,డాం.ఇందిరాశాంతి,ఆచార్య కె.మల్లికార్జున రెడ్డిగారు, డా.ఉమామహేశ్వరి గారు హజరైయ్యారు. ఈ సదస్సులో కీలకోపన్యాసకులుగా ఆచార్య వెల్దండ నిత్యానందరావు, బుదాటి వెంకటేశ్వర్లు గారు పాల్గొన్నారు.సదస్సు ఉద్దేశాల

ను , లక్ష్యాలను డా.ఫామిదా బేగంగారు వివరించారు. కళాశాల ప్రాచార్యులు డా.సి.వి. రాజేశ్వరిగారు అధ్యక్షోపన్యాసం చేస్తూ ,దిగంతాలకు వ్యాపించిన తెలుగు భాషా సాహిత్యాలు, చరిత్రా సంస్కృతులు నేటి ఆధునిక కాలంలో కొంత అలసత్వానికి గురౌతున్నాయని,రానున్న కాలంలో వీటి ఉనికి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందనీ,అలాంటి పరిస్థితి తలెత్తకుండా తెలుగుభాషా ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాల్సిన బాధ్యత మనందరిదన్నారు.భవిష్యత్త రాల వారికి మన జాతి సంపదను పదిలంగా అందించాలని,అందుకు ఇటువంటి సదస్సులు ఇతోదకంగా తోడ్పడగలవనీ,సదస్సు విజయవంతం కావాలనీ ఆకాంక్షించారు.

ముఖ్య అతిథి గౌ. శ్రీ టీ.జీ.వెంకటేశ్ గారు మాట్లాడుతూ తెలుగుభాషను గౌరవిస్తూ ప్రపంచభాషల సైతం నేర్చుకోవాల్సిన పరిస్థితి నేటికాలంలో అనివార్యమని,అయితే మన భాషా సంస్కృతులు ఎంతో ప్రాచీనమైనవని, ఎంతో ఉన్నతమైనవని కొనియాడారు.మన సాహితీసంపద ఇప్పటికి ఇతరదేశాలలో భద్రపరచి ఉందని,దానిని సేకరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.అలా సేకరించిన సాహిత్య గ్రంథాలను ముద్రణ రూపంలో తీసుకరావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.మాజీ ఆధికారభాషాసంఘం అధ్యక్షులు శ్రీ మండలి బుద్ధా ప్రసాద్గారు మాట్లాడుతూ సరైన సమయంలో ఏర్పాటు చేసిన సదస్సుగా పేర్కొన్నారు. తెలుగు భాష, సాహిత్య సంస్కృతులకు పెనుముప్పు వాటిల్లుతున్న సమయంలో,పరభాష వ్యామోహంలో నేటి యువత కొట్టుకుపోతున్న తరుణంలో తెలుగు భాష,చరిత్రను, తెలుగు సాహితీ సంపదను, తెలుగు సంస్కృతిని మహౌన్నత్యాన్ని ప్రతిబింబించే విధంగా సదస్సును ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు.ఈ సదస్సు చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడా రు.ఆంధ్రునిగా పుట్టడం,ఆంధ్రభాష మాట్లాడటం ఎన్నోజన్మల తప:ఫలమని అప్పయ్య దీక్షితు డు అనట్టుగా అలాంటి తప:ఫలం చేతనే మనం ఈ జాతిలో జన్మించాము అనే స్పృహ ఆంధ్రులలో కలుగజేస్తే ఈ సదస్సు ఉద్దేశ్యం నెరవేరుతుందని అన్నారు.

ఖండాంతరాలు దాటి మారిషస్ దేశం నుండి గౌరవ అతిథిగా విచ్చేసిన శ్రీ సంజీవ నరసింహ అప్పడుగారు మాట్లాడుతూ,తమ పూర్వకులు నాలుగువందల సంవ్సరాల క్రితం అందించిన తెలుగుభాష, సంస్కృతులను తరతరాలుగా, వంశపారంపర్యంగా ఎంతో ఆనందంగా నేటికి కొనసాగిస్తున్నామన్నారు.భాషకు సంబంధించిన అనేక కార్యక్రమాల నిర్వ హణతో పాటుగా తెలుగు సంస్కృతి చిహ్నాలైనా పండుగలు,నోములు, వ్రతాలు,తెలుగు కవుల జయంతులు అన్ని మారిషస్‌దేశంలో నేటికి కొనసాగిస్తున్నామన్నారు.పవిత్రమైన తెలుగుభాష ను ప్రతి ఒక్కరు గౌరవించాలని, ప్రేమించాలని,ఆదరించాలని పిలుపునిచ్చారు.

ఆచార్య ఎండ్లూరి సుధాకర్ గారు మాట్లాడుతూ, యుగాలు మాట్లాడుకున్న తరగనంత సాహిత్యం భారతీయసాహిత్యమనీ,అందునా తెలుగుసాహిత్యం మరింత విశేషమై నదని వివరించారు.మనల్ని వెన్నంటి నడిపేది సంస్కృతి అంటూ, తెలుగుభాష, చరిత్ర,సంస్కృ తుల వైభవ ప్రభావాల్నిగుర్చి కీలకోపన్యాసకులైన ఆచార్య ఆచార్య వెల్దండ నిత్యానందరావు గారు , బుదాటి వెంకటేశ్వర్లు గారు ప్రసంగించారు.

మూడు సమావేశ మందిరాల్లో నిర్వహించిన సదస్సులలో ఆచార్య ఎండ్లూరి సుధాకర్ గారు, ఆచార్య యం.రామనాథం నాయుడుగారు,డా.అంజయ్య గారు , ఆచార్య జి. యోహన్‌బాబు గారు, డా.అన్వర్ హూస్సేన్,డా.వి.వి.ఎస్.కుమార్ గారు,ఆచార్య తప్పెట. రామప్రసాద్ రెడ్డిగారు,డా.ఎ.జమ్మన్న గారు,డా.పి.విజయ్‌కుమార్ గారు,డా.యస్.ఈశ్వర రెడ్డిగారు , ఆచార్య చిగిచెర్ల కృష్ణారెడ్డి గారు అధ్యక్ష్య ప్రసంగాలు వెలువరించారు. సుమారు 300 మంది పత్రసమర్పకులు అనేక అంశాలపై తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. రెండు రోజుల పాటూ జరిగిన ఈ సదస్సుకు అనేకమంది సాహితీవేత్తలు,వివిధ కళాశాల ల అధ్యాపకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.వి.రాజేశ్వరి గారు అధ్యక్షత వహించిన సదస్సు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా గౌ. శాసనసభ్యులు ( కర్నూలు నియోజక వర్గం) శ్రీ.హఫీజ్ ఖాన్ గారు , గౌరవ అతిథిగా మాజీ శాసనసభ్యులు గౌ.శ్రీ.ఎస్.వి.మోహన్ రెడ్డి గారు హాజరైయ్యారు.విశిష్టఅతిథులుగా తెలుగు సాహితీ వ్యక్తిత్వవికాస బోధకులు ఎడ్మింటన్ నగరం,కెనాడా నుండి విచ్చేసిన శ్రీమతి చేగిరెడ్డిరాధారాణి గారు,మారిషస్ నుండి విచ్చేసిన తెలుగు సాంస్కృతికసమితి అధ్యక్షులు శ్రీ నారాయణస్వామి సన్యాసి గారు,ఆత్మీయ అతిథులు గా కర్నూలు రేడియోస్టేషన్ డెరక్టర్ శ్రీ రొక్కం కామేశ్వర రావు గారు,తెలుగు వికాస సమితి కర్నూలు అధ్యక్షులు-శ్రీ జె.ఎన్.ఆర్.కె.శర్మ గారు ,కాలేజ్ ప్లానింగ్ దెవలప్మెంట్ కమిటీ సభ్యులు శ్రీ విజయ్‌కుమార్ గారు, శ్రీ కె.శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొన్నారు.

ముగింపు సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌ.శాసన సభ్యులు శ్రీ .హఫీజ్ ఖాన్ గారు మాట్లాడుతూ తెలుగు ఎంతో తీయనైన భాషనీ, మన మాతృభాష వైభవాన్ని నలు దిశలా చాటిచెప్పాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందనీ,ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాల పిలుపునిచ్చారు. 400 పరిశోధన పత్రాలు ఈ సదస్సులో సమర్పించబడటం చాలా గొప్ప విషయమన్నారు.

తెలుగు అధ్యాపకులు వి.వింధ్యవాసినీ దేవి వందనసమర్పణతో సదస్సు ముగుసింది.తెలుగు అధ్యాపకులు డా.వెంకటలక్ష్మమ్మ గారు,చరిత్ర అధ్యాపకులు శ్రీ.బి.ప్రకాశ్ గారు,శ్రీ జి.బి.ఇమ్మానియేలు గారు,శ్రీమతి నస్రీన్ షాహెదీ గారు,హసీనా గారు, దేవీబాయి గారు సదస్సు నిర్వహణాబాధ్యతలను నిర్వహించారు.




గౌరవ వందనం స్వీకరిస్తున్న గౌ.టి.జి.వెంకటేశ్ గారు-రాజ్యసభ సభ్యులు, శ్రీ .మండలి బుద్ధప్రసాద్ గారు,శ్రీ సంజీవ నరసింహ అప్పుడు గారు,మల్లిఖార్జున రెడ్డిగారు,
డా.సి.వి.రాజేశ్వరిగారు,డా.ఎం.ఇందిరాశాంతిగారు,డా.వి.శ్రీదేవి గారు.



అతిథులను పూర్ణకుంభస్వాగతంతో స్వాగతిస్తున్న అర్చకులు



అతిథులను వేదికకు ఆహ్వానిస్తున్న సదస్సు సంచాలకులు–వి.వింధ్యవాసినీ దేవి



సదస్సుకు హాజరైన గౌరవ అతిథులు



జ్యోతిప్రజ్వలన ద్వారా సదస్సును ప్రారంభిస్తున్న గౌ. టి. జి. వెంకటేశ్ గారు–రాజ్యసభసభ్యులు,
శ్రీ. మండలి బుద్ధప్రసాద్ గారు,శ్రీ సంజీవ నరసింహఅప్పడు గారు,డా. సి. వి. రాజేశ్వరిగారు




అధ్యక్షోపన్యాసం చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. వి. రాజేశ్వరిగారు



సదస్సుకు హాజరైన సాహితీవేత్తలు,అధ్యాపకులు,విద్యార్థులు



సదస్సు ఉద్దేశాలను వివరిస్తున్న సదస్సు సంచాలకులు డా.ఫామిదా బేగం




ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తున్న గౌ.టి.జి.వెంకటేశ్ గారు–రాజ్యసభసభ్యులు




ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తున్న గౌ.శ్రీ.హఫీజ్ ఖాన్ గారు – శాసనసభ సభ్యులు(కర్నూలు నియోజకవర్గం)




ముగింపు సమావేశానికి గౌరవఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తున్న గౌ.శ్రీ.ఎస్.వి.మోహన్ రెడ్డి గారు – శాసనసభ సభ్యులు(కర్నూలు నియోజకవర్గం



సదస్సుకు హాజరైన సాహితీవేత్తలు,అధ్యాపకులు,విద్యార్థులు




ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తున్న శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారు



గౌ. టి. జి. వెంకటేశ్ గారిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం




గౌ.శ్రీ హఫీజ్ ఖాన్ గారిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం




గౌ.శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి గారిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు




ఆత్మీయఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తున్న డా. వి. శ్రీదేవి గారు




గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగిస్తున్న శ్రీ సంజీవ నరసింహ అప్పడు గారు (మారిషస్)




కీలకోపన్యాసం చేస్తున్న  ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు గారు




కీలకోపన్యాసం చేస్తున్న  ఆచార్య వెల్దండ నిత్యానందరావు గారు




సమావేశమందిరం 2 లో ప్రసంగిస్తున్న ఆచార్య అంజయ్య గారు



సమావేశమందిరం 3లో సదస్సు నిర్వహిస్తున్న తెలుగుఅధ్యాపకులు డా.వెంకటలక్ష్మమ్మగారు,




సమావేశమందిరం 3లో ప్రసంగిస్తున్న డా.ఎం.అన్వర్ హుస్సేన్ గారు



గౌ.మండలి బుద్ధప్రసాద్‌గారిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకబృందం



గౌ.డా.ఎండ్లూరి సుధాకర్‌గారిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకబృందం



గౌ.శ్రీ.చంద్రశేఖర కల్కూర గారిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు



గౌ.డా.ఇందిరా శాంతి గారిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం



గౌ.డా.వి.శ్రీదేవి గారిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం



గౌ.డా.మల్లిఖార్జునరెడ్డిగారిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకబృందం




సదస్సులో పత్రసమర్పణ చేస్తున్న పరిశోధకులు

ప్రజాశక్తి
కర్నూలు
గురువారం
ఫిబ్రవరి
27 - 2020
12 పేజీలు






ప్రజాశక్తి
కర్నూలు


# తెలుగు జాతి మనది..నిండుగా వెలగాలి

## 'తెలుగు సాహిత్యం, చరిత్ర, సంస్కృతి - సమాలోచన' సదస్సు

[illegible]























ప్రజాశక్తి
www.prajasakti.com
3

# తెలుగు భాష అమూల్యమైనది

- కుల మతాలకు అతీతంగా పరిరక్షించుకోవాలి: ఎంపి టిజి.వెంకటేష్
- కెవిఆర్ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు ఎడ్యుకేషన్

తెలుగు భాష, చరిత్ర, సాహిత్యం, సంస్కృతి ఎంతో అమూల్యమైనవని, వాటికి అంతర్జాతీయంగా ఎంతో విశిష్టత ఉందని ఎంపి టిజి.వెంకటేష్ తెలిపారు. వాటిని కులమతాలకు అతీతంగా పరి రక్షించుకోవాలని ఆయన కోరారు. బుధవారం కర్నూలు నగరంలోని కెవిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'తెలుగు సాహిత్యం, చరిత్ర, సంస్కృతి-సమాలోచన' అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సు రెండ్రోజులపాటు సాగనుంది. కళాశాల ప్రిన్సిపల్ సివి.రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఎంపి ముఖ్యఅతిథిగా జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత తరానికి మాతృభాషపై సరైన అవగాహన లేక ఇతర భాషలపై మక్కువ చూపుతున్నారని తెలిపారు. ఇలాంటి సదస్సుల ద్వారా మాతృభాష మాధుర్యాన్ని తెలియజేయాలని కోరారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం మాజీ అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడారు. కర్నూలు జిల్లా వాసి గాడిచర్ల హరిసర్వోత్తమరావు తెలుగు భాష అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. తెలుగు భాష ఉనికిని చెప్పేందుకు విద్యావేత్తలు, చరిత్రకారులు సంఘటితం కావాలని కోరారు.కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు వై.సుధాకర్ మాట్లాడుతూ... తెలుగు పదాల ఉనికి, అభివృద్ధి, చారిత్రక పరిణామం గురించి వివరించారు. బెనరస్ హిందూ విశ్వవిద్యాలయం వారణాసి ఉత్తరప్రదేశ్ ఆచార్య బుద్దాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తెలుగు భాషకు గొప్ప చరిత్ర ఉందని, దేశవ్యాప్తంగా తెలుగు సంస్కృతి ప్రతిష్ట ఉందని కొనియాడారు. అనంతరం మహాత్మగాంధీ విద్యాసంస్థల తెలుగు శాఖ అధ్యక్షులు సంజీవ నరసింహా,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సివి.రాజేశ్వరి మాట్లాడారు. అంతర్జాతీయ సదస్సుకు దేశ, విదేశాల నుంచి వచ్చిన ప్రముఖులు, అధ్యాపకులు, ఔత్సాహిక వేత్తలు 300కి పైగా సంపాదకులు తమ రీసెర్చ్ పత్రాలను సమర్పించారు.

సాక్షి
కర్నూలు
శుక్రవారం | 28 | ఫిబ్రవరి | 2020



# తెలుగు సంస్కృతిని రక్షించుకుందాం

## ఎమ్మెల్యే ఎం.ఏ హాఫీజ్‌ఖాన్

కర్నూలు సిటీ: తెలుగు సంస్కృతిని రక్షించుకునేందుకు తెలుగు వారందరూ తమ వంతుగా కృషి చేయాలని కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఏ హాఫీజ్‌ఖాన్ అన్నారు. కేవీఆర్ మహిళ డిగ్రీ కాలేజీలో తెలుగు సాహిత్యం, చరిత్ర, సంస్కృతి సమాలోచన అంశంపై రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సు బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ హాజరై ప్రసంగించారు. అనంతరం కెనడాకు చెందిన తెలుగు సాహితీ వ్యక్తిత్వ వికాస బోధకులు రాధారాణి మాట్లాడారు. పత్ర సమర్పణలు గావించిన వివిధ ప్రాంతాలకి చెందిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సీవీ రాజేశ్వరి, అధ్యాపకులు డాక్టర్ పి.విజయ్‌కుమార్, డి.పార్వతిదేవి, కృష్ణారెడ్డి, కాలేజీ పాలక మండలి సభ్యులు విజయ్ కుమార్‌రెడ్డి, చంద్రశేఖర్ కల్కూర, తదితరులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.ఏ హాఫీజ్‌ఖాన్



# తెలుగును కాపాడుకోవాలి

» టీజీ వెంకటేష్ » కేవీఆర్ కళాశాలలో సదస్సు

**కర్నూలు(ఎడ్యుకేషన్), ఫిబ్రవరి 26:** తెలుగు భాష కనుమరుగు కాకుండా అందరం కలిసి కాపాడు కోవాలని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. కేవీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు సాహిత్యం, చరిత్ర, సంస్కృతి సమాలోచన అంశంపై రెండు రోజుల సదస్సు బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తెలుగు భాష అమ్మ భాష అన్నారు. తెలుగుతోపాటు ఇతర భాషలపై పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యుడు ఎండ్లూరి సుధాకర్ తెలుగు భాష చారిత్రక పరిణామాన్ని వివరించారు. మహాత్మాగాంధీ విద్యాసంస్థల తెలుగు శాఖాధ్యక్షుడు సంజీవ నరసింహ తెలుగు, తెలు గు సంస్కృతి, పండుగల ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.సీవీ రాజేశ్వరి మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సును తమ కళాశాలలో మొట్టమొదటిసారిగా నిర్వహించడం ఒక మైలురాయి అన్నారు. సదస్సు సంచాలకులు డా.షామీదాబేగం, వింధ్యవాసినీదేవి రాసిన పుస్తకావిష్కరణను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్

ఈ కార్యక్రమంలో కళాశాల పాలకమండలి సభ్యులు కల్కూర చంద్రశేఖర్ డా.ఎన్.ఉమామహేశ్వరి వివిధ కళాశాల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ మాతృభాషా వారోత్సవాల సందర్భంగా కళాశాలలో నిర్వహించిన పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

సాక్షి
కర్నూలు
గురువారం, 27, ఫిబ్రవరి, 2020



## తెలుగు భాష, చరిత్ర, సాహిత్యం ఎంతో అమూల్యమైనవి

కర్నూలు నగరంలోని కెవిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'తెలుగు సాహిత్యం, చరిత్ర, సంస్కృతి-సమాలోచన' అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సు రెండ్రోజులపాటు సాగనుంది.

గురువారం 27 ఫిబ్రవరి 2020

...తెలిపారు.

# మాతృభాషను కాపాడుకోవాలి

**కర్నూలు సిటీ:** మాతృభాష కనుమరుగు కాకుండా కాపాడుకోవాలని రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. కేవీఆర్ డిగ్రీ కాలేజీలో తెలుగు సాహిత్యం చరిత్ర-సంస్కృతి, సమాలోచనలు అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సదస్సును బుధవారం ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఆ తరువాత అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా వాసి అయిన గాడిచర్ల హరిసర్వోత్తమ రావు తెలుగు భాషాభివృద్ధి కోసం విశేష సేవలు చేశారని గుర్తు చేశారు. అనంతరం కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు సుధాకర్, మహాత్మాగాంధీ విద్యా సంస్థల తెలుగు శాఖాధిపతి సంజీవ నరసింహ మారిసెస్ ప్రసంగించారు. కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యక్షుడు షామిదాబేగం, వింద్యావాసిని దేవి రచించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఇందులో కాలేజీ ప్రిన్సిపాల్ డా.సీవీ రాజేశ్వరీ, విద్యావేత్తలు తమిళనాడు నుంచి వచ్చిన డా.ఎన్ ఉమామహేశ్వరి, చంద్రశేఖర్ కల్కూర, లెక్చరర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మాతృ భాషను మరువ కూడదు

## ▸▸ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

కర్నూలు(అర్బన్), ఫిబ్రవరి 27: మాతృ భాషను మరువ కూడదని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. కేవీఆర్ బాలిక ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన తెలుగు సాహిత్యం, చరిత్ర, సంస్కృతి ఒక సమాలోచన అనే అంశంపై ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయిలో తెలుగుపై సమావేశం నిర్వహించడం, దానికి కర్నూలు వేదిక కావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీవీ. రాజేశ్వరీ, కళాశాల పాలక మండలి సభ్యులు విజయకుమార్‌రెడ్డి, చంద్రశేఖర్ కల్కూర పాల్గొన్నారు.